www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 13 ఏప్రిల్ 2024 8 పేజీలు





ఏలూరు పశ్చిమ గోదావరి



ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

ఏలూరు జిల్లా 8వ స్థానం - పశ్చిమకు 9వస్థానం

ఇంటర్ ఫలితాల్లో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. ఏలూరు జిల్లాలో మొత్తం 75 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రస్థాయిలో మొదటి సంవత్సరం ఫలితాలలో ఆరో స్థానంలోనూ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎనిమిదో స్థానంలో నిలిచింది. పశ్చిమగోదావరి జిల్లా 73 శాతం ఉత్తీర్ణతతో మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తొమ్మిదో స్థానంలో నిలిచింది.



ప్రజాశక్తి - ఏలూరు అర్బన్, భీమవరం


ఏలూరు జిల్లాలో మొత్తం 27,990 మంది పరీక్ష రాయగా 20,936 మంది ఉత్తీర్ణులయ్యారు. అందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 14,870 మందికి 10,581 మంది అంటే 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 13,120 మందికి 10,355 మంది 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. సాధారణ విద్యార్థులు మొదటి సంవత్సరం 13,078 మందికి 9421 మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 11,539 మందికి 9,211 మంది ఉత్తీర్ణత సాధించారు. వృత్తి విద్యా విభాగంలో మొదటి సంవత్సరం 1,792 మందికి 1,160 మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం 1,581 మందికి 1,144 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలబాలికల వారీగా చూస్తే బాలికలు 79 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలురు 69 శాతం ఉత్తీర్ణత సాధించారు.

యాజమాన్యాలవారీగా చూస్తే 85.37 శాతం ఉత్తీర్ణతతో కస్తూరిబా బాలిక విద్యాలయాలు ముందంజలో ఉండగా నూతన విద్యావిధానం పేరుతో ఐటీవల ప్రభుత్వం హైస్కూల్స్‌లో ప్రవేశపెట్టిన ప్లస్ టు విద్యార్థులు 31.89 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉన్నారు. 80.11 శాతంతో ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులు రెండో స్థానంలో ఉండగా 78.11 శాతంతో సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు, 78.06 శాతంతో ప్రైవేట్ కళాశాల విద్యార్థులు, 57.72 శాతంతో ఎయిడెడ్ కళాశాల విద్యార్థులు, 53.45 శాతంతో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

గత మూడు సంవత్సరాల్లో ఏలూరు జిల్లాలో ఉత్తీర్ణతా శాతం పెరిగిందని చెప్పవచ్చు. 2022లో ఉమ్మడి జిల్లాలో 57.52 శాతం ఉత్తీర్ణత సాధించగా, 2023లో 65.81 శాతం, 2024లో ఏలూరు జిల్లాలో 74.80 శాతం ఉత్తీర్ణత సాధించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో..

పశ్చిమగోదావరి జిల్లా ఫలితాలు చూస్తే మొత్తం 28,606 మంది పరీక్ష రాయగా ..6లో



'మేమంతా సిద్ధం' సభ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నేతలు

15న పశ్చిమలో ప్రవేశించనున్న జగన్ బస్సు యాత్ర

భీమవరం, తాడేపల్లిగూడెంలో 'మేమంతా సిద్ధం' సభలు

టిక్కెట్ల విషయంలో మార్పులు లేవు

వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 15న భీమవరంలో 'మేమంతా సిద్ధం' బహిరంగ సభను విజయవంతం చేయాలని వైసిపి రీజనల్ కోఆర్డినేటర్, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి పిలుపునిచ్చారు. జగన్ బస్సు యాత్ర విజయవంతానికి శుక్రవారం స్థానిక యాత్ క్లబ్‌లో జిల్లా పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మిథున్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్ చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ఈనెల 15న కృష్ణా జిల్లాలో పూర్తి చేసుకుని లోసరి వంతెన దాటి పశ్చిమగోదావరి జిల్లాలోకి రానున్నట్లు తెలిపారు. అక్కడ నుండి భీమవరం చేరుకుని పట్టణంలో రోడ్‌షో నిర్వహిస్తారని, మెంటేవారితోట, బైపాస్ రోడ్డు మీదుగా ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ నూతనంగా నిర్మిస్తున్న నివాస ప్రాంతంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ వేదిక వద్దకు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకుంటారని తెలిపారు. అనంతరం రోడ్‌షోగా తాడేపల్లిగూడెం చేరుకుంటారని, అనంతరం తూర్పుగోదావరి జిల్లాలో యాత్ర ప్రవేశిస్తుందని వివరించారు.

జగన్‌ను ఎదుర్కోవడం చేతకాక కూటమి అబద్ధాలు ప్రచారం

జగన్‌ను ఎదుర్కోవడం చేతకాక టిడిపి కూటమి అబద్ధాలు ప్రచారం చేస్తుందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు విమర్శించారు. చంద్రబాబు, పవన్ సభలకు జనం రావట్లేదన్నారు. 175కు 175 స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మేమంతా సిద్ధం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు కొట్టు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు, స్థానిక ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్, నర్సాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, పాలకొల్లు ఎంఎల్ఎ అభ్యర్థి గుడాల గోపీ, ఎంఎల్‌సిలు వంకా రవీంద్ర, కవురు శ్రీనివాస్, టిటిడి పాలకవర్గ సభ్యులు మేకా శేషుబాబు, క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి వాసు, శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గుబ్బల తమ్మయ్య, నేతలు మేడిద జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ త్యాగానికైనా సిద్ధం

రామరాజు అభ్యర్థిత్వం కొనసాగించాలని కొనసాగిన ఆమరణ నిరాహారదీక్ష

గణేష్‌ను బలవంతంగా ఆస్పత్రికి తరలించిన టిడిపి నేతలు

ప్రజాశక్తి - ఉండి



గణేష్‌ను ఆస్పత్రికి తరలిస్తున్న టిడిపి నేతలు

తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని, దీక్ష విరమించేది లేదని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు చెన్నంశెట్టి హరినాయుడు తేల్చి చెప్పారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ నేతలు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష మూడో రోజు కొనసాగింది. నిరాహార దీక్షలో కూర్చున్న కాలా గణేష్ ఆరోగ్యం ఆందోళనకరంగా మారడంతో ఎంఎల్ఎ మంతెన రామరాజు దీక్షా శిబిరానికి వచ్చి నిరాహార దీక్ష విరమించాలని సూచించారు దీంతో జుత్తిగ శ్రీనివాస్, చెన్నంశెట్టి హరినాయుడు మాట్లాడుతూ తాము ఎవరి బలవంతం మీదో దీక్షకు పూనుకోలేదని, తాము స్వచ్ఛందంగానే ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమయ్యామని అన్నారు. దీక్షలో ఉన్న కాలా గణేష్ ఆరోగ్యం ఆందోళనకరంగా ..6లో

విభిన్న సంస్కృతుల సంగమం.. చింతలపూడి

మధ్యపేజీల్లో..

3 నెలలుగా వేతనాలివ్వకపోతే ఎలా బతకాలి

8లో

కొనసాగిన వాలంటీర్ల రాజీనామాలు

8లో..



ఏలూరులో పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి - భీమవరం

మొదటి విడత ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్దేశిత వెబ్‌సైట్లో పూర్తి చేశామని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఇఎంఎస్ఐ నిర్దేశిత వెబ్‌సైట్లో మొదటి విడత ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. ఈ ప్రక్రియలో డిఆర్ఒ జె.ఉదయభాస్కరరావు, ఎన్నికల సూపరింటెండెంట్ సిహెచ్.దుర్గాప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ఎం.సన్యాసిరావు, ఏడు నియోజకవర్గాల నోడల్ అధికారులు, టెక్నికల్ బృందం, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కామన నాగేశ్వరరావు, ఎమ్‌డి. జహంగీర్ (వైసిపి), మరపట్ల శ్యాంబాబు (టిడిపి), కాటూరి కరుణాకర్, గొట్టుముక్కల ..6లో

చింతలపూడిలో బాలికలదే హవా

ప్రజాశక్తి - చింతలపూడి



ఇంటర్ ఫలితాల్లో చింతలపూడి మండలంలో బాలికల హవా కొనసాగింది. చింతలపూడి హాఫ్ గ్రేవ్ జూనియర్ కళాశాల విద్యార్థి జగన్నాధపూజ ఎంపిసిలో 459, ఎం.జెస్సిరోహిత బైపిసిలో 427, సిఇసిలో పి.షైనీవిజయదత్త 463 మార్కులు సాధించారు. ఇంటర్ సెకండియర్‌లో సిహెచ్.కావ్యరత్నదీప్తి 985, జి.అనుష బైపిసిలో 939 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి రాఘవాపురం గ్రామానికి చెందిన మారుమూడి సిరి సంజన 465 మార్కులు సాధించింది. బైపిసిలో రాష్ట్ర స్థాయిలో 983 మార్కులు సాధించిన ఉమ్మడి డైజీ వందనను పలువురు అభినందించారు. విజేత కాలేజీ విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్‌లో రత్నకిషోర్ 446, రోహిత్ 443 మార్కులు సాధించారు.

శ్రీసుగుణ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - కలిదిండి





శ్రీ సుగుణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో విజయకేతనం ఎగురవేశారని ఆ విద్యాసంస్థల అధినేత కారి రాజమణి తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర బైపిసిలో ఎం.నాగనిఖిత 914, ఎస్.వెంకటరాజేశ్వరి 889, బివి.కోటేశ్వరి 855, ఆర్.స్నైలి 818, కె.శ్రావణి 817 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపిసిలో బి.యశస్విని 812, ఎంబిఎస్-ఎల్.భావనసాహితి 791, ఉలిసి చల్లాలమ్మ 788, జి.అచ్యుత 772 మార్కులు సాధించారు. సిఇసిలో ఎ.పద్మజ 669, వి.మౌనిక 617, ఎన్.లిఖిత 588 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సర సిఇసిలో వడిగిన నిఖిత 439, బిరుదుగడ్డ ధరమతేజ 392, ఎంపిసిలో తెనాలి క్రాంతి 307 మార్కులు సాధించారు.

పోలవరంలో బాలికలదే అగ్రస్థానం

ప్రజాశక్తి - పోలవరం

మండలంలో ఇంటర్‌లో బాలికలదే అగ్రస్థానంగా నిలిచింది. ఇంటర్ రెండో సంవత్సరంలో ముగ్గురు బాలికలు అగ్రస్థానంలో నిలిచారు. పి.మానస, ఎ.నిర్మలకుమారి 945 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవగా జి.పావని 944 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 38 మంది హాజరు కాగా 34 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం 27 మంది హాజరు కాగా 11 మంది ఉత్తీర్ణులయ్యారు. 90 శాతం ఉత్తీర్ణత శాతం సాధించినట్లు పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.సజిని తెలిపారు.



విద్యావికాస్ విజయభేరి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

జంగారెడ్డిగూడెం విద్యావికాస్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపిసిలో పి.దేవిప్య 465, తబిత 464, జస్వంత్ రెడ్డి 464 మార్కులు సాధించారు. బైపిసిలో ఆర్.శ్రావణలక్ష్మి 434, ఎంఇసిలో పి.హర్షిత 483 మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసిలో కె.యోగిని సత్యవిద్య 990, ఎం.స్నేహ 986, ఎన్.నిహారిక 985 మార్కులు సాధించారు. బైపిసిలో కె.ఐశ్వర్య 989 మార్కులు సాధించింది.

వికాస్ కాలేజీ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - చాట్రాయి





చాట్రాయి వికాస్ కాలేజీ విద్యార్థులు మొదటి సంవత్సరంలో 88 శాతం, రెండో సంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో ఎం.సాయికిరణ్ 447, బైపిసిలో ఎన్.ఉషారాణి 415, సిఇసిలో జి.రామ్‌కుమార్ 368 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసిలో సిహెచ్.నాగతేజస్వి 978, బైపిసిలో జి.అంజలి 946, సిఇసిలో వి.మహాలక్ష్మి 810 మార్కులు సాధించారు. విద్యార్థులను వికాస్ విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.నర్సిరెడ్డి, ప్రిన్సిపల్ ఎ.రామ్మోహన్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో సూర్య ప్రభంజనం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్



ఇంటర్ ఫలితాల్లో సూర్య జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపిసిలో యు.రేష్మిత 988 మార్కులతో టౌన్ ప్రథమ స్థానం, రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. వి.గాయత్రిసాయి 985 మార్కులతో ద్వితీయ స్థానం, కె.సత్యప్రియ 983 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. బైపిసిలో పి.యామినిసాయిహర్షిత 970 ప్రథమ స్థానం, టి.దయామణి 969 ద్వితీయ స్థానం, కె.శ్రీవల్లిక 934 తృతీయ స్థానం సాధించారు. సిఇసిలో ఎం.దేవి 955 ప్రథమ స్థానం, జి.రవళిక 941 ద్వితీయ స్థానం, కె.అంజలి 940 తృతీయ స్థానం సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసిలో జె.సాయిశ్రీ 464 మార్కులతో కాలేజ్ ఫస్ట్, ఎస్.గాయత్రి 462 మార్కులతో ద్వితీయ స్థానం, ఇ.ఉదయశ్రీ, కె.జాహ్నవి, వి.పవన్‌శ్రీసాయి 461 మార్కులతో తృతీయ స్థానం, ఎం.లోకేష్ 459 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.

కోరుకొల్లు ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ముందంజ

ప్రజాశక్తి - కలిదిండి





మండలంలోని కోరుకొల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ముందంజలో నిలిచారని ప్రిన్సిపల్ ఎం.పేర్రాజు తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో సిడిఆర్‌వి.కొండ 302 మార్కులు, ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ఎస్.బ్యూల 660 మార్కులతో ముందంజలో నిలిచారన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 62 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

విఎస్ఎన్ కాలేజీ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ఇంటర్ ఫలితాల్లో విఎస్ఎన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ చాటారు. జూనియర్ విభాగంలో బైపిసిలో గంట వెన్నెల 421/440 మార్కులతో మండల ఫస్ట్, సిఇసిలో పిడుగు లాస్య455/500 మండల ఫస్ట్, గంట తేజశ్రీ 453/500 సెకండ్, కోడె వైదిక 447/500 మార్కులు సాధించారు. ఎంపిసిలో సంజయ్ రిషి 455/470 మార్కులు సాధించారు. సీనియర్ విభాగంలో సిఇసిలో గీత వరలక్ష్మి.876/1000, బైపిసిలో నైనవరపు నవీన్ 940/1000, ఎంపిసిలో జగ్గంపూడి సురేష్ 961/1000 మార్కులు సాధించారు.

కామవరపుకోట విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కామవరపుకోట

ఇంటర్ ఫలితాల్లో మండలంలోని పలు జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. తడికలపూడి హర్షిత జూనియర్ కాలేజీ సెకండియర్‌లో కె.నేహాశ్రీ 985 మార్కులు, ఎస్.మోహినిప్రేమ్‌సాయి 967, వై.వెంకటరత్నమచార్యులు 954 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో ఎన్.యుగేంద్రవర్మ 460, టి.జశ్వంత్ 457, జి.జయశ్రీ 451 మార్కులు సాధించారు. వీరిని కాలేజీ కరస్పాండెంట్ నందిగం రాణి అభినందించారు. కామవరపుకోట శశి జూనియర్ కాలేజీ సెకండియర్‌లో యర్రవుల పూజిత నాగ సింధు 991, వడ్డమూడి డి.ప్రజ్ఞసాయి 990, బి.సాయి 989 మార్కులు సాధించారు. ఫస్టియర్‌లో ఐ.నవ్యశ్రీ 465, కోటపాటి హేమంత్ 465, హరికృష్ణ 465 మార్కులు సాధించారు. విద్యార్థులను కాలేజీ ప్రిన్సిపల్ వి.శ్రీధర్ అభినందించారు. కామవరపుకోట శాంతి ఒకేషనల్ కాలేజీ సెకండియర్‌లో ఎన్.నిర్మల 915, ఎస్‌కె.అంజన్ 892, సంధ్య 866 మార్కులు, ఫస్టియర్‌లో టి.నవీన్ 441, సిహెచ్.దయాసాగర్ 440, టి.మధులత 431 మార్కులు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ అబ్రహం లూథర్ అభినందించారు. కామవరపుకోట శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీ ఫస్టియర్‌లో సిహెచ్.అంజలిదేవి 356, ఎ.సంజయ్‌రామస్వామి 353, ఎం.అనుష 335, సెకండియర్‌లో జెటి.లావణ్య 878, ఎం.తేజబాబు 816, ఎన్.రేవతి 736 మార్కులు సాధించారు. కామవరపుకోట జెడ్‌పి హైస్కూల్ ప్లస్‌లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయులు ఎం.రామసుందరి తెలిపారు.

జీలుగుమిల్లి : మండలంలోని జీలుగుమిల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మొదటి సంవత్సర విద్యార్థులు 29 మంది పరీక్షలు రాయగా తొమ్మిది మంది ఉత్తీర్ణత సాధించగా 20 మంది ఫెయిల్ అయ్యారని ప్రిన్సిపల్ సతీష్ కుమార్ తెలిపారు. రెండో సంవత్సరంలో 21 మందిలో ఎనిమిది ఉత్తీర్ణత సాధించగా 13 మంది ఫెయిల్ అయినట్లు తెలిపారు. బర్రింకలపాడు గిరిజన గురుకుల జూనియర్ కళాశాల నుంచి మొదటి సంవత్సరానికి 104 మందిలో 57 మంది పాస్ అవ్వగా, 47 మంది ఫెయిల్ అయినట్లు ప్రిన్సిపల్ శివప్రసాద్ తెలిపారు. రెండో సంవత్సరంలో 66 మందిలో 50 మంది పాస్ అవ్వగా 16 మంది ఫెయిల్ అయినట్లు తెలిపారు.

ఎన్ఆర్ఐ విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - ఏలూరు



ఇంటర్ ఫలితాల్లో ఏలూరు ఎన్ఆర్ఐ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాలల సిఇఒ. వి.తులసీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన విజయోత్సవ సభలో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో 97.32 ఉత్తీర్ణత శాతం, సీనియర్ ఇంటర్ ఫలితాల్లో 98.09 ఉత్తీర్ణత శాతం సాధించామని చెప్పారు. జూనియర్ ఎంపిసి విభాగంలో కె.లాస్యశ్రీ 465 మార్కులు, పి.సత్యసాహితి 464, ఎండి.అఫీఫా 464, సిహెచ్.ప్రభాకరరావు 464, టి.మేఘన 464, పి.మోక్షప్న 463 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపిసి విభాగంలో ఎం.మహిమ 987, సిహెచ్ఎన్.సాయిదీక్షిత్ 983, జి.సాయికృష్ణ 980 మార్కులు సాధించారు. సీనియర్ బైపిసి విభాగంలో కెఎన్‌వి.ప్రణవ్ 989, జూనియర్ బైపిసి విభాగంలో యు.హసన్నా 432, ఎం.చార్మి 430, పి.అభిరమ్యశ్రీ 430 మార్కులు సాధించారు. జూనియర్ ఎంఇసి విభాగంలో ఎస్ఎన్.రక్షిత 484, జూనియర్ సిఇసి విభాగంలో ఎస్‌కె.ఆసియా 474, సీనియర్ ఎంఇసి విభాగంలో ఎం.గాయత్రి 974, సీనియర్ సిఇసి విభాగంలో జె.పద్మజ 936 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపల్స్ వి.కనకరత్నం, ఇ.మురళీకృష్ణ, కె.ప్రభాకరరావు, ఎస్.సత్యనారాయణ, సిహెచ్.శివకుమార్, కళాశాలల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ కె.మల్లికార్జునరావు, వి.రాట్నాలు, ఎస్.రామాంజనేయులు, జె.నాగరాజు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్



ఇంటర్ ఫలితాల్లో శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ద్వితీయ సంవత్సర ఎంపిసిలో 987, బైపిసిలో 978 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ విభాగంలో ఎంపిసిలో 464 మార్కులు ఎనిమిది మంది, 435 మార్కులు ఇద్దరు సాధించారు. సిఇసిలో 462 మార్కులు సాధించారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల హవా

ప్రజాశక్తి - కలిదిండి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ జీపిటి.రావు తెలిపారు. ప్రథమ సంవత్సర ఎంపిసిలో బోయిన భాను 432, పరసా సరిత 383, కోమటిశ్రీరూప 382, వేములమాడ భవాని మీనాక్షి 382 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సర ఎంపిసిలో వలవల కళ్యాణ్ విష్ణు వర్ధన్ 957, ఊసల దేవి 937, పోసిన ప్రవల్లిక 922 మార్కులు సాధించారన్నారు. అత్యుత్తమ ఫలితాలు రాబట్టడంలో కృషి చేసిన అధ్యాపకులను, విద్యార్థులను ప్రిన్సిపల్ జీపిటి.రావు అభినందించారు.

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - భీమడోలు

చైతన్య విద్యాసంస్థలు జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ పోటీల్లో భీమడోలు చైతన్య పాఠశాల విద్యార్థులు పలు అంశాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారని ప్రిన్సిపల్ డి.సోహిని తెలిపారు. ఈ మేరకు పోటీల్లో పాల్గొని బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల ఆవరణలో యాజమాన్యం శుక్రవారం సత్కరించింది. వారికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రిన్సిపల్ మాట్లాడుతూ చైతన్య విద్యాసంస్థలు నిర్వహిస్తున్న చైతన్య టెక్నో కరిక్యులం తరహా విద్యాబోధన వల్ల విద్యార్థులకు చిన్నప్పటి నుంచే పోటీ పరీక్షల పట్ల అవగాహన పెరుగుతుందన్నారు. పాఠశాల టాలెంట్ సెర్చ్ విభాగం ఉపాధ్యాయులు ఆర్.శామ్యూల్‌రాజు, ఎ.ముఖేష్‌కుమార్ మాట్లాడారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను అకాడమీ కో-ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, రీజనల్ ఇన్‌ఛార్జి ఉదయ భాస్కర్ అభినందించారు.

నరసాపురం : స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ రెండో లెవెల్‌లో వెలువడిన ఫలితాల్లో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం బహుమతులు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎజిఎం సుంకర పార్థసారధి హాజరయ్యారు. వారి చేతుల మీదుగా బహుమతులు అందించారు. ఫలితాల్లో మొదటి బహుమతి చినిమిల్లి మానసదుర్గ (4వ తరగతి), ద్వితీయ బహుమతి కటకంశెట్టి దివాకర్‌మారుతి సాయి(7వ తరగతి) నిలిచారు. మొదటి బహుమతిగా లెనోవా ట్యాబ్, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ప్రదానం చేశారు. రెండో బహుమతిగా స్మార్ట్ వాచ్, మెడల్, సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా ఆర్ఐ రాజ్‌కుమార్, కో ఆర్డినేటర్ రామారావు, ప్రిన్సిపల్ బి.వేణుగోపాల్, డీన్ కృష్ణంరాజు, ప్రైమరీ ఇన్‌ఛార్జి లలిత పద్మిని విద్యార్థులను అభినందించారు.

బెస్తగూడెంలో సమస్య పరిష్కారం

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - కుక్కునూరు

మండలం దాచారం పంచాయతీ బెస్తగూడెం గ్రామంలో దనూరి నాగేశ్వరరావు ఇంటి వద్ద విద్యుత్ స్తంభం విరిగి పడిపోయే పరిస్థితిలో ఉందని ఇటీవల ప్రజాశక్తిలో వార్త ప్రచురితమైంది. దీనిపై డిఇఇ రాధాకృష్ణ స్పందించారు. సమస్యను పరిష్కరించాలని ఆ ఏరియా లైన్‌మెన్‌కి ఆదేశాలిచ్చారు. దీంతో లైన్‌మెన్ ముజాహిద్ సమస్యను పరిష్కరించారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - మొగల్తూరు

గర్భిణులు వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలని మొగల్తూరు ప్రాథమిక ఆసుపత్రి వైద్యులు దినేష్ కుమార్ సూచించారు. మొగల్తూరులోని పాతకాలవ సెంటర్ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 72 మంది గర్భిణులకు ఆయన శుక్రవారం పరీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు పోషకాలు ఉన్న ఆహారం తీసుకుంటే బిడ్డ ఆరోగ్యంగా పుడతారన్నారు. ముగ్గురు గర్భిణులకు హై రిస్క్ ఉందని గుర్తించి వారిని నరసాపురంలోని ఆసుపత్రికి తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు లక్ష్మీపార్వతి, సిబ్బంది వై.విజయలక్ష్మి, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

పరింపూడిలో భవిష్యత్తుకు గ్యారెంటీ

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మండలంలోని పరింపూడి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో శుక్రవారం బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు సూపర్ సిక్స్ పథకాల గురించి మహిళలకు వివరించారు. జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి చిర్రి బాలరాజును, టిడిపి ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ గంగిరెడ్ల మేఘలాదేవి, టౌన్ అధ్యక్షురాలు దొడ్డపనేని దుర్గాదేవి, టౌన్ సెక్రటరీ నల్లపర్తి ఝాన్సీరాణి, సీనియర్ నాయకురాలు కొత్త రమా, సిర్రా ఉమా, కర్రి దేవి పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

పట్టణంలో 3,4,5 వార్డుల్లో వైసిపి పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుతరామయ్య అధ్యక్షతన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, పోలవరం పరిశీలకులు జెట్టి గురునాధరావు, ఏలూరు జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పోల్నాటి బాబ్జి, వైసిపి నాయకులు మండవల్లి సోంబాబు పాల్గొన్నారు.

గీతాంజలి విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - భీమడోలు

ఇంటర్ ఫలితాల్లో భీమడోలు గీతాంజలి జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి స్థానికంగా గుర్తింపు పొందారని కళాశాల కరస్పాండెంట్ ఎం.గౌతమ్ కుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 67 శాతం, ప్రథమ సంవత్సరంలో 63 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో 879 మార్కులతో కరణం ప్రశాంత్, బైపిసిలో 861 మార్కులతో ఎస్.నందిని, సిఇసిలో 837 మార్కులతో ఎం.సుధాసహస్ర ప్రథమ స్థానాలను దక్కించుకున్నారన్నారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో బి.పవన్‌కుమార్ 437 మార్కులతో ప్రథమ స్థానం దక్కించుకున్నారన్నారు. సిఇసి విభాగంలో 426 మార్కులతో పి.సాయిశరణ్య ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నారని తెలిపారు. వీరందరినీ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ ఎం.ఉదయ్‌కిరణ్ అభినందించారు.

పభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థుల విజయం

ప్రజాశక్తి - గణపవరం

ఇంటర్ ఫలితాల్లో గణపవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని కాలేజీ ప్రిన్సిపల్ సిహెచ్.శ్రీనివాసరావు చెప్పారు. ఎంపిసిలో కె.రవికుమార్ 941, సిఇసిలో యు.కృపారావు 881 మార్కులు సాధించినట్లు చెప్పారు. కాలేజీలో అత్యధిక మార్కులు సాధించిన ఇరువురి విద్యార్థులను ప్రిన్సిపల్, లెక్చరర్లు అభినందించారు.

ఇంపల్స్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి- తణుకు

ఇంటర్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని ఇంపల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ కెఎన్‌వి.రాంకుమార్ తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఎ.పవిత్ర 987, సిఇసిలో ఎ.బాలభారతి 969, బైపిసిలో సిహెచ్.హరిసత్యకిరణ్ 943 మార్కులు సాధించారు. జూనియర్ విభాగంలో ఎంపిసిలో ఎ.మానస 449, సిఇసిలో కెహెచ్.చంద్రిక 452, బైపిసిలో ఎం.ప్రహర్షిత 394 మార్కులు సాధించారు.

37కు 27 మంది ఉత్తీర్ణత

ఉండి : యండగండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 37 మంది పరీక్షలు రాయగా 26 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 31 మందిలో 28 మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఎన్.రామప్రియ తెలిపారు. ఉండి దివ్య జూనియర్ కళాశాలకు సంబంధించి ప్రథమ సంవత్సరంలో 64 మందికి 45 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 42 మందికి 35 మంది ఉత్తీర్ణత సాధించారని ఆ కళాశాల ప్రిన్సిపల్ రాంబాబు తెలిపారు. ఉండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సంబంధించి ప్రథమ సంవత్సరంలో ఏడుగురు విద్యార్థులకు ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణత సాధించారని, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఆరుగురు విద్యార్థులకు ఇద్దరు ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ వై.రామలక్ష్మి తెలిపారు.

నారాయణపురం జూనియర్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ


ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం మహాత్మగాంధీ ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించారని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బివి.శ్రీనివాస్ తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 134 మంది విద్యార్థులు హాజరవ్వగా వారిలో 86 మంది పాస్‌తో 69 ఉత్తీర్ణత శాతం సాధించామని చెప్పారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి విద్యార్థి అజయ్‌బాబు 985 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచారు. బైపిసిలో 931 మార్కులతో హాసిని, సిఇసిలో 901 మార్కులతో భారతి ఆయా గ్రూపుల్లో టాపర్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరం ఎంపిసిలో 470 మార్కులతో విజయరాజు, సిఇసిలో 474 మార్కులతో సంధ్య, హెచ్ఇసిలో 337 మార్కులతో చిన్నారి కళాశాలస్థాయిలో ప్రథమ స్థానం సాధించారని చెప్పారు.

భూములపై నిషేధం ఎత్తివేయాలి

ఏలూరు ఆర్‌డిఒ ఖాజావలీకి సిపిఎం నాయకుల వినతి

ప్రజాశక్తి - ఉంగుటూరు



ఆర్‌డిఒకు వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

భూములపై నిషేధం ఎత్తివేసి హక్కులు కల్పించాలి సిపిఎం నాయకులు నారపల్లి రమణారావు, కోన శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ఏలూరు ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె.ఖాజావలీకి శుక్రవారం వినతిపత్రం అందించారు. నిడమర్రు మండలంలోని పత్తేపురం గ్రామంలో పేదలు 1950 సంవత్సరం నుంచి కొనుగోలు చేసుకున్న నివాస భూములను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చి గణపవరం రిజిస్టర్ కార్యాలయంలో బ్లాక్‌లిస్టులో పెట్టి అమ్మకానికి, కొనుగోలుకు ఆటంకం కలిగడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రెండు నెలలుగా ప్రభుత్వాధికారులు దృష్టిలో పెట్టినప్పటికీ పట్టించుకోకపోవడంలేదన్నారు. సిపిఎం నిడమర్రు మండల కమిటీ పార్టీ ఆధ్వర్యంలో ఏలూరు ఆర్‌డిఒ ఖాజావలీకి ఉంగుటూరు ఆయన కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందించారు. సుమారు 25 మంది పేద కుటుంబాలకు చెందిన 1.30 ఎకరాల నివాస భూములపై నిషేధం ఎత్తివేసి హక్కులు కల్పించాలని కోరారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తానని ఆర్‌డిఒ హామీ ఇచ్చారు.

నేరాలు - ఘోరాలు

తల్లి, కుమార్తె మృతదేహాలు లభ్యం

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని చించినాడ బ్రిడ్జిపై నుంచి గోదావరిలోకి దూకి ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ యజమాని బొంతు కిషోర్‌కుమార్ మృతదేహం గురువారం లభ్యం కాగా ఆయన భార్య యోచన, కుమార్తె నిధి శ్రీ మృతదేహాలు శుక్రవారం అబ్బిరాజుపాలెం గ్రామ పరిధిలోని గోదావరిలో లభ్యమయ్యాయి. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివన్నారాయణ తెలిపారు.

బాలికపై వ్యక్తి అత్యాచారయత్నం

పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి - టి.నరసాపురం

ఏడేళ్ల బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన 38 ఏళ్ల వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఎస్ఐ డి.దుర్గామహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఒక గ్రామంలో రెండో తరగతి చదువుతున్న బాలికను అదే గ్రామానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి తన ఇంటికి తీసుకెళ్లి అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాలిక శరీరంపై గాయాలు గుర్తించిన తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వ్యక్తిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పరిస్థితి విషమించి యువకుడు మృతి

ప్రజాశక్తి - టి.నరసాపురం

కలుపు మందు తాగిన యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని మక్కినవారిగూడెం గ్రామానికి చెందిన తడికిమళ్ల చందు (25) కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఇటీవల చెడు వ్యసనాలకు బానిస అవ్వడంతో తండ్రి వెంకటేష్ మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన చందు ఈ నెల 5వ తేదీన కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు అతడిని చింతలపూడి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి అక్కడ నుండి విజయవాడ తరలించారు. అక్కడి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఈ నెల 11వ తేదీన రాత్రి మృతి చెందాడు. మృతుని తండ్రి వెంకటేష్ ఫిర్యాదుతో ఎఎస్ఐ జయకుమార్ శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి

ప్రజాశక్తి - వీరవాసరం

రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని త్వరలో జరగనున్న ఎన్నికల్లో గద్దె దింపుదామని సిపిఎం మండల సమావేశం పిలుపునిచ్చింది. ఆ పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం యుటిఎఫ్ కార్యలయంలో కేతా జ్యోతిబసు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు ఇస్తామని హామీలు ఇచ్చి నమ్మకద్రోహం చేసిన బిజెపిని వచ్చే ఎన్నికల్లో ఓడించాలన్నారు. మోడి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించకుండా వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు వంత పాడటం సిగ్గుచేటన్నారు. సిపిఎం మండల కార్యదర్శి పోతులు మృత్యంజయ మాట్లాడుతూ మండలంలో తాగునీరు, సాగునీరుకు ఇబ్బందిలేకుండా చూడాలన్నారు. సిపిఎం పోరాటం ఫలితంగా మండలంలో పాడైపోయిన ఆర్‌అండ్‌బి రోడ్లకు మరమ్మతులు చేశారన్నారు. ఈ సమావేశంలో అయినంపూడి బాబూరావు, పాలా కోటేశ్వరరావు, తోట నరసింహరావు, యాళ్లబండి నారాయణమూర్తి, లింగం సత్యనారాయణ, బొక్కా కూర్మారావు పాల్గొన్నారు.

వైద్యులకు, నర్సింగ్ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) హాలులో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్(ఎబిడిఎం) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రయివేట్ ఆసుపత్రుల డాక్టర్లకు, నర్సింగ్ సిబ్బందికి హెల్త్ ప్రొఫెషనల్ ఐడి (హెచ్‌పిఆర్ ఐడి)లను ఆసుపత్రుల హెల్త్ ఫెసిలిటి ఐడిలను తయారు చేయడంపై శుక్రవారం ఆన్‌లైన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు, తణుకు ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ కె.ఆనంద్, డిపిఎంఒ డాక్టర్ సిహెచ్.ధనలక్ష్మి, ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి డాక్టర్ కెడి.మహేశ్వరరావు, ఎబిడిఎం స్టేట్ కో-ఆర్డినేటర్ చరణ్‌తేజ పాల్గొన్నారు.

ఎన్నికల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలి


నరసాపురం: మాట్లాడుతున్న ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్

ప్రజాశక్తి - ఆచంట

సాధారణ ఎన్నికల్లో పాల్గొనే అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆచంట రిటర్నింగ్ అధికారి పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు అన్నారు. ఆచంట ఎంవిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఒ, ఎపిఒలకు శిక్షణ తరగతులు శుక్రవారం రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామి నాయుడు మాట్లాడుతూ ఓటు వేసేందుకొచ్చే ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎటువంటి రాజకీయ ఒత్తిడులకు గురికాకుండా వివాదరహితంగా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ యూనిట్స్ పనితీరు డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ అనంతరం రెసిప్షన్ కేంద్రంలో కీలకమైన బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పిఒ, ఎపిఒలు ఎన్నికల బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాడ్స్ పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టెండర్ బ్యాలెట్, ఛాలెంజింగ్ ఓట్లు, టెస్ట్ ఓట్లతో పాటు ఐదు పోలింగ్ అధికారులు విధుల్లో ఉంటారన్నారు. 232 మంది శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐపి శెట్టి, ఎంపిడిఒ నరసింహ ప్రసాద్, పెనుమంట్ర తహశీల్దార్ లక్ష్మీ కళ్యాణి, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

నరసాపురం:సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని పిఒలు, ఎపిఒలను ఆర్‌డిఒ, నియోజకవర్గ ఆర్‌ఒ ఎం.అచ్యుత అంబరీష్ అన్నారు. శుక్రవారం స్థానిక వైఎన్ కళాశాలలో సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా నరసాపురం అసెంబ్లీ నియోజకవర్గం నరసాపురం, మొగల్తూరు మండలాలకు సంబంధించి పిఒలు, ఎపిఒలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పోలింగ్ విషయాలకు సంబంధించిన అన్ని విషయాలనూ క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పోలింగ్ సమయంలో ప్రభుత్వ అధికారులు ఇచ్చిన ఆహారం, తాగునీరు, అల్పాహారం మాత్రమే తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు సంబంధించిన వ్యక్తులు ఇచ్చిన వస్తువులు, ఆహార పదార్థాలు తీసుకోకూడదన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్ఎస్ఎస్.ప్రసాద్, మున్సిపల్ కమిషనరు కె.వెంకటేశ్వరరావు, ఎంపిడిఒలు వి.రామారావు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : పట్టణంలోని సారథి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల నేపథ్యంలో పిఒలు, ఎపిఒలకు ఆర్‌డిఒ భవాని శంకరి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎన్నికల సిబ్బంది విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఏ ఒక్కరు అశ్రద్ధ వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏమైనా అనుమానాలుంటే తనను సంప్రదించాలని తెలిపారు.

బిజెపి పొత్తు, తొత్తు పార్టీలను ఓడించాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు గోపాలన్


మాట్లాడుతున్న గోపాలన్

ప్రజాశక్తి - భీమవరం

ఉద్యోగ, కార్మికులకు తీవ్ర నష్టం కలిగించిన బిజెపిని, దాన్ని బలపరుస్తూ పొత్తులో ఉన్న టిడిపి, జనసేన కూటమితోపాటు తొత్తుగా వ్యవహరిస్తున్న వైసిపిని రానున్న ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్‌వి.గోపాలన్ కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శుక్రవారం రైస్‌మిల్లు కార్మికులు విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్మిక నాయకులు కలిపిండి సత్యనారాయణ అధ్యక్షత వహించగా గోపాలన్ మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో యజమానులకు లాభం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్లు మోడీ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు. ఈ పదేళ్లలో పరిశ్రమలు మూసివేసిందని, నిరుద్యోగం పెంచిందని ప్రజలపై మోయలేని భారాలు వేసిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తెచ్చిన దుర్మార్గమైన చట్టాలకు టిడిపి, జనసేన, వైసిపి బలపర్చాయని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఆయా పార్టీలను ఓడించాలన్నారు. రైస్‌మిల్లు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలతో వ్యవసాయ రంగం దెబ్బతిని దాని ప్రభావం రైస్‌మిల్లు రంగంపై పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులందరూ ఐక్యంగా ఉండి వేతన ఒప్పందం సాధించుకోవాలన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు కొత్తల సత్యనారాయణ, పి.సంసోను, కోళ్ల శ్రీను, కురిటి సోమేశ్వరరావు, వెంకట్రావు, నరసింహమూర్తి పాల్గొన్నారు.

టిడ్కో లబ్ధిదారులకు మేమే న్యాయం చేశాం

రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

రాష్ట్రంలో గాని, భీమవరం నియోజకవర్గంలో గాని అభివృద్ధి కోసం మాట్లాడే అర్హత ప్రతిపక్షాలకు లేదని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ స్పష్టం చేశారు. పట్టణంలోని 13, ఏడో వార్డులకు చెందిన సుమారు వంద మంది టిడిపి, జనసేన కార్యకర్తలు, టిడిపి మాజీ కౌన్సిలర్ సీసలి రాజేశ్వరి శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గంలో నాడు, నేడు కూడా అభివృద్ధి తన హయాంలోనే జరిగిందన్నారు. తన హయాంలోనే 82 ఎకరాల భూమిని సేకరించామని, ఆ భూమిలోనే టిడ్కో గృహాలను నిర్మించినట్లు తెలిపారు. అయితే మాజీ ఎంఎల్ఎ పులపర్తి అంజిబాబు కుమారుడు ప్రశాంత్ ఆ గృహాల వద్దకెళ్లి చంద్రబాబుకు మించి హామీలిస్తున్నారని తెలిపారు. వైజాగ్‌లో ఉండే ప్రశాంత్ వ్యవహారం స్వయంగా టిడిపి వారే చెబుతున్నారని తెలిపారు. టిడ్కో గృహాలకు సంబంధించి రుణమాఫీ చేసే విధంగా హామీలు ఇస్తూ ప్రశాంత్ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రజలు ప్రతిపక్ష నాయకుల హామీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ వేండ్ర వెంకటస్వామి, పట్టణ అధ్యక్షులు తోట భోగయ్య, ఆంజనేయులు, నాగవల్లి పాల్గొన్నారు.

అన్ని వివరాలతో పూర్తి చేయాల్సిందే : ఆర్‌ఒ


ప్రజాశక్తి - ఉంగుటూరు

సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దరఖాస్తులో అన్ని వివరాలతో పూర్తి చేయాల్సిందేనని రిటర్నింగ్ అధికారి ఖాజావలీ అన్నారు. శుక్రవారం ఉంగుటూరు ఆర్‌ఒ కార్యాలయంలో రాజకీయ పార్టీ నాయకులకు నామినేషన్ దాఖలు చేసే అంశంపై అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం రూపొందించి నామినేషన్ దరఖాస్తుల్లో అన్ని కాలమ్స్‌ను కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని ఇచ్చిన సమాచారం కచ్చితత్వంతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 18వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్లు స్వీకరించేందుకు అన్ని చర్యలూ తీసుకున్నామని చెప్పారు. నామినేషన్ దాఖలు చేయడంతో అభ్యర్థులకు సహాయం చేసేందుకు ఇద్దరు తహశీల్దార్లతో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. ఏమైనా సందేహాలుంటే ఈ నెల 17వ తేదీలోపు నివృత్తి చేసుకోవాలన్నారు. 18 నుంచి నామినేషన్లు మాత్రమే తాము స్వీకరిస్తామని, దరఖాస్తులు పూర్తి చేసేందుకు కార్యాలయం నుంచి ఎలాంటి సహకారం ఉండదని అభ్యర్థులు గుర్తించాలని తెలిపారు. 26వ తేదీ 3 గంటలకు పోటీలో ఉండే తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని, 27 నుంచి 29 వరకూ నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని చెప్పారు. నియోజకవర్గంలో 197 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారన్నారు. బ్యాలెట్ పేపర్ ఆన్‌లైన్‌లో తయారవుతుందన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్ సెట్లు దాఖలు చేయొచ్చన్నారు. జనసేన, కాంగ్రెస్, వైసిపి నేతలు పాల్గొన్నారు.



విభిన్న సంస్కృతుల సంగమం..

చింతలపూడి..



పూర్తి మెట్ట మండలాలతో నిండిన చింతలపూడి నియోజకవర్గం ఈ ప్రాంతానికే తలమానికంగా నిలిచింది. క్రీస్తు పూర్వమే విశ్వవిద్యాలయంలో విద్యా కేంద్రంగా భాసిల్లింది. భిన్న సంస్కృతులు, వృత్తులతో జిల్లాలో పేరొందింది. రెండు మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టులు, ప్రాచీనమైన మద్ది ఆంజనేయస్వామి ఆలయం, జీలకర్రగూడెంలో బౌద్ధవిశ్వ విద్యాలయం తదితరాలు చింతలపూడి నియోజకవర్గానికి పెట్టని కోటలా ఉన్నాయి. ఉద్యాన తోటలకు ప్రసిద్ధి చెందడంతో పాటు పలు రంగాల్లో ముందుంది.

ప్రజాశక్తి - చింతలపూడి

నాలుగు మండలాలు.. ఒక మున్సిపాల్టీ..

నియోజకవర్గంలో చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం మండలాలు ఉన్నాయి. అలాగే 74 గ్రామ పంచాయతీలు, ఒక మున్సిపాల్టీ, ఒక నగర పంచాయతీ ఉన్నాయి. చింతలపూడి నగర పంచాయతీ కాగా, జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీగా ఉంది.

చింతలపూడి 1962లో నియోజకవర్గంగా ఏర్పడింది. అప్పటి నుంచి 13 సార్లు ఎన్నికలు జరిగాయి. ఐదుసార్లు కాంగ్రెస్, ఐదుసార్లు టిడిపి, రెండుసార్లు స్వతంత్రులు, ఒకసారి వైసిపి అభ్యర్థి ఇక్కడ విజయం సాధించారు.

రెడ్డి రాజుల పాలన..

చింతలపూడి నియోజకవర్గం స్వాతంత్రానికి పూర్వం రెడ్డిరాజుల పాలనలో ఉండేది. రెడ్డిరాజులు ఎన్నో దేవాలయాలు కట్టించారు. చెరువులు తవ్వించారు. కామవరపుకోట మండలం జీలకర్రగూడెంలోని మహా నాగపర్వతంపై మహా నాగుడనే బౌద్ధ గురువు క్రీస్తు పూర్వం 326లో బౌద్ధ విశ్వవిద్యాలయం స్థాపించారు. ఇక్కడ బౌద్ధారామాలు ఉన్నాయి. ఇవి చారిత్రక ఆనవాళ్లుగా పర్యాటకులను అలరిస్తున్నాయి.

ప్రధాన ప్రాజెక్టులు..

జిల్లాలో నాలుగు మధ్యతరహా ప్రాజెక్టులు ఉంటే ఎర్రకాలువ, తమ్మిలేరు ప్రాజెక్టులు ఈ నియోజకవర్గంలోనే ఉన్నాయి.


మొక్కజొన్న, నాటు పొగాకు, ఆయిల్‌పాం, కోకో తోటలకు నియోజకవర్గం ప్రసిద్ధి.

చింతలపూడి నియోజకవర్గంలో ఏ పార్టీ జెండా ఎగురుతుందో, ఏ పార్టీ విజయం సాధిస్తుందోనని ప్రజలతో పాటు రాష్టం మొత్తం ఎదురుచూస్తోంది. ఎందుకంటే చింతలపూడి నియోజకవర్గంలో ఏ పార్టీ గెలుస్తుందో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందనే సెంటిమెంట్ ఉంది.

2024లో ఇలా..

నియోజకవర్గంలో 2,72,516 మంది ఓటర్లు ఉన్నారు. టిడిపి నుంచి సొంగా రోషన్ కుమార్, వైసిపి నుంచి కంభం విజయరాజు, కాంగ్రెస్ నుంచి ఉన్నమట్ల ఎలిజా, స్వతంత్ర అభ్యర్థిగా వెంపా దుర్గతో పాటు మరో ముగ్గురు అభ్యర్థులు బరిలోకి దిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

సొంగా రోషన్‌కుమార్ మాదిగ సామాజిక తరగతి నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. లింగపాలెం మండలం అమ్మమ్మ ఊరు. మిషన్ హోప్ స్వచ్ఛంద సంస్థ పెట్టి, ఆపదలో, అనారోగ్యంతో ఉన్న వారికి సాయం చేసేవారు. 2014లో మొదలు పెట్టి అమెరికాలో ఉంటూ నియోజకవర్గంలో తన టీమ్ ద్వారా సహాయం అందించేవారు. 2019లో టిడిపి టిక్కెట్ ఆశించినా ఫలితం లేకపోవడంతో ఇతర పార్టీల నుంచి పిలుపు వచ్చినా టిడిపి నుంచి టిక్కెట్ కావాలని అమెరికా



వెళ్లిపోయారు. వెళ్లిపోయినా ఆయన సేవలు మాత్రం ఆగలేదు. కరోనా సమయంలో గ్రామాల్లో నిత్యావసర సరుకులు అందజేశారు. 2024 ఎన్నికల్లో పోటీలో, నాన్ లోకల్ నినాదం బాగా రావడంతో మొదట లిస్టులో సొంగా రోషన్ కుమార్ పేరు రావడం, టిడిపి కేడర్‌లో ఆనందం నింపింది.

వైసిపి నుంచి కంభం విజయరాజు మాల సామాజిక తరగతి నుంచి పోటీ చేస్తున్నారు. గతంలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరితో పరిచయాలు పెంచుకున్నారు. సొంత ఊరు లింగపాలెం మండలం కాగా, స్థిరపడింది కామవరపుకోటలో. ఆయనకు నియోజకవర్గంలో ప్రతి ఊరిలో బంధు, బలగం ఉండడం కలిసొచ్చే అంశం. వైసిపి నుంచి 2019లో సీటు ఆశించినా టిక్కెట్ దక్కలేదు. అయితే ఉద్యోగం చేసుకుంటూనే ప్రయత్నాలు చేశారు. టిక్కెట్ రాకముందే నియోజకవర్గంలో తిరుగుతూ అందరినీ కలిశారు. 2024 వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. ఆయన స్వయానా శాసనమండలి ఛైర్మన్ మోషేనురాజు వియ్యంకుడు కావడం విశేషం.

కాంగ్రెస్ అభ్యర్థి ఉన్నమట్ల ఎలిజా ధీమా

ఐదేళ్లలో నియోజకవర్గంలో అందరితో పరిచయాలు ఉండడం, కాంగ్రెస్‌కు గతంలో ఓటు బ్యాంకింగ్ ఉండడం, గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఐదేళ్లలో అభివృద్ధిపై దృష్టిలో పెట్టకపోవడం రోడ్లు అధ్వానంగా ఉండడం, ప్రజల్లో వ్యతిరేకత ఉంది. అయితే గత ఐదేళ్లలో కేవలం కోటి రూపాయలు మాత్రమే వైసిపి ప్రభుత్వం ఇచ్చిందని, ప్రజల్లోకి తీసుకెళ్లడం కొసమెరుపు. ఉమ్మడి కూటమి వ్యతిరేక ఓట్లు, గతంలో వైసిపిలో ఉన్నప్పుడు ఆయన అభిమానులు, కేడర్ ఓట్లు పడతాయని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

బలం.. బలహీనతలు..

రెండు పార్టీల్లో బలం, బలహీనతలు ఉన్నాయి. అయితే వైసిపిలో గ్రూపుల పోరు బహిరంగం కావడం, కొద్ది రోజుల క్రితం వరకూ రాజీనామాల డ్రామాలు తెరపైకి రావడంతో గందరగోళం ఏర్పడింది. పార్టీ పెద్దల వద్ద


ఎర్రకాలువ

పంచాయతీలు ఇది చూసి వైసిపి ఘోరంగా ఓడిపోతుందనే టాక్ వచ్చింది. మళ్లీ వైసిపి నాయకులు సఖ్యతగా ఉండడంతో మళ్లీ రేసులోకి వచ్చింది. ముఖ్యమంత్రి చేసిన సంక్షేమ పథకాలు, ప్రతి గడపకూ తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఎంఎల్ఎ గ్రూపు కూడా వారితో కలిసిపోవడంతో రాజకీయం వేడెక్కింది. సంక్షేమ పథకాలు, రాబోయే మేనిఫెస్టో తమను గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. టిడిపికి విజయం అంత ఈజీ కాదని వైసిపి నేతలు సవాల్ విసురుతున్నారు.

2019లో ఓటమి తరువాత టిడిపి అధిష్టానం నుంచి గట్టిగా హెచ్చరికలు రావడంతో ఎలాగైనా గెలవాలని ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. అదే కసి మొదట్లో కనిపించినా రానురాను కనిపించడం లేదని కొందరి వాదన. అయితే సొంగా రోషన్ కుమార్ చేసిన సేవా కార్యక్రమాలు నియోజకవర్గ ప్రజలను ఆలోచింపజేస్తున్నాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

నియోజకవర్గంలో గెలుపోటముల చరిత్ర

సంవత్సరం	విజేత	పార్టీ	ప్రత్యర్థి	పార్టీ
1962	ఆర్.ఏసుపాదం	కాంగ్రెస్	కె.సుబ్బారావు	సిపిఐ
1967	జి.విష్ణుమూర్తి	కాంగ్రెస్	ఐ.పాపారావు	స్వతంత్ర
1972	డి.కోనేశ్వరరావు	స్వతంత్ర	ఇమ్మానుయేల్	కాంగ్రెస్
1978	గద్దె వెంకటేశ్వరరావు	కాంగ్రెస్	ఎం.సత్యనారాయణ	జనతా
1983	కోటగిరి విద్యాధర్‌రావు	స్వతంత్ర	గద్దె వెంకటేశ్వరరావు	కాంగ్రెస్
1985	కోటగిరి విద్యాధరరావు	టిడిపి	మండలపు సత్యనారాయణ	కాంగ్రెస్
1989	కోటగిరి విద్యాధరరావు	టిడిపి	మండలపు సత్యనారాయణ	కాంగ్రెస్
1994	కోటగిరి విద్యాధరరావు	టిడిపి	మండలపు సత్యనారాయణ	కాంగ్రెస్
1999	కోటగిరి విద్యాధరరావు	టిడిపి	మండలపు జమునారాణి	కాంగ్రెస్
2004	ఘంటా మురళీ	కాంగ్రెస్	కోటగిరి విద్యాధరరావు	టిడిపి
2009	మద్దాల రాజేష్	కాంగ్రెస్	కర్రా రాజారావు	టిడిపి
2014	పీతల సుజాత	టిడిపి	బూర్ల దేవీప్రియ	వైసిపి
2019	ఉన్నమట్ల ఎలిజా	వైసిపి	కర్రా రాజారావు	టిడిపి

గెలుపే లక్ష్యంగా ప్రచారం : శివ రామరాజు


ఎన్నికల ప్రచారం చేస్తున్న వెంకట శివరామరాజు

ప్రజాశక్తి - కాళ్ల

గెలుపే లక్ష్యంగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నానని ఉండి నియోజకవర్గ స్వతంత్ర ఎంఎల్ఎ అభ్యర్థి వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మండలంలోని జువ్వలపాలెం, పెదఅమిరం గ్రామాల్లో స్వతంత్ర ఎంఎల్ఎ అభ్యర్థి శివ రామరాజు ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులు, ట్రస్టు ద్వారా చేసిన సేవా కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయన్నారు. ఈ ప్రచారంలో కలవపూడి సర్పంచి గేదెల జాన్, జువ్వలపాలెం ఎంపిటిసి మీసాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బొత్స గణేష్, వేగేశ్న బాలగణపతి వర్మ, అల్లూరి అచ్యుతరామరాజు, మంతెన శ్రీరామరాజు, వజ్రపు దాలి నాయుడు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి : ప్రజాప్రతినిధులు


కొత్తోటలో ముదునూరి ప్రసాదరాజు ప్రచారం

ప్రజాశక్తి - మొగల్తూరు

కొత్తోట గ్రామాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని వైసిపి ఎంఎల్ఎ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మండలంలోని కొత్తోట గ్రామంలో ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి వైసిపి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ ప్రచారంలో సర్పంచి పడవల సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు తిరుమాని బాపూజీ, వైస్ ఎంపిపి కైలా సుబ్బారావు, ఎంపిటిసి సభ్యులు లింగం ఏసుబాబు పాల్గొన్నారు.

యలమంచిలి : మండలంలోని కాజా తూర్పు గ్రామంలో శుక్రవారం సాయంత్రం పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా తనను ఎంఎల్ఎగా గెలిపిస్తే పాలకొల్లు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట వైసిపి నాయకులు యడ్ల తాతాజీ, చిలువూరి కుమార దత్తాత్రేయ వర్మ పాల్గొన్నారు.

ముసునూరు : ఎన్నో సంక్షేమ పథకాల ప్రవేశపెట్టి పేదలను ఆదుకున్న జగన్మోహన్ రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావాలని ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, నూజివీడు ఎంఎల్ఎ అభ్యర్థి మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. చెక్కపల్లిలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. మరలా జగన్ సిఎం కావాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి డాక్టర్ ప్రతాప్, వైస్ ఎంపిపి కోటగిరి రాజా నాయనా, సర్పంచులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి:ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మళ్లీ వైసిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని వైసిపి పోలవరం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం.రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని అంకన్నగూడెం, రాచన్నగూడెం పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును చూసి ప్రజలు మరలా వైసిపిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు అధికారంలోకి రావడం కోసం అబద్ధపు హామీలు ఇస్తున్నారని, అటువంటి మోసపూరిత మాటలు నమ్మొద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి కె.పోసమ్మ, జెడ్‌పిటిసి వసంతరావు, సర్పంచులు పైదా.నాగమణి పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి : కొత్తపల్లి

ప్రజాశక్తి - మొగల్తూరు

రాష్ట్ర అభివృద్ధి కూటమితోనే సాధ్యమని మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. శుక్రవారం జగన్నాథపురంలో 'మన కోసం మన నాయకర్' కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ అభ్యర్థి బొమ్మిడి నాయకర్, ఎంపీ అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాస్ వర్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. నాయకర్ విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి మురళీకృష్ణ, కొల్లాటి గోపి, గుబ్బల నాగరాజు, తారక రామారావు, దొంగ రామారావు పాల్గొన్నారు.

పోలవరం : మండలంలో కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు స్థానిక నాయకులతో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. తొలుత పాతపోలవరంలో గ్రామదేవత కడమ్మ తల్లికి పూజలు నిర్వహించి బైక్‌లతో వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నరసాపురం : మండలంలోని పాత నవరసపురంలో 'మన కోసం మన నాయకర్' కార్యక్రమం నిర్వహించారు. బొమ్మడి నాయకర్ సతీమణి సునీత ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పట్టణంలో 13వ వార్డులో నాయకర్ కుమార్తె శ్రీయ ప్రచారం చేపట్టారు.

పోడూరు : మహిళల మేలు కోరేది టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వమేనని నిమ్మల సూర్య కుమారి అన్నారు. జిన్నూరు గ్రామంలో శుక్రవారం టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో కలిసి ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలకూ అందుబాటులో ఉండే ఎంఎల్ఎ రామానాయుడును గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణరాజు, కర్నేన రోజారమణి, పాల నాగలక్ష్మి, దాసరి రత్నరాజు పాల్గొన్నారు.

చింతలపూడి : జగన్ దుర్మార్గపు పాలనలో దారుణంగా దెబ్బతిన్న బిసిలను రాజకీయంగా.. సామాజికంగా.. ఆర్థికంగా.. విద్యాపరంగా తిరిగి ఉన్నత స్థానాల్లో నిలపాలన్నదే చంద్రబాబు నాయుడు ఆలోచన అని టిడిపి చింతలపూడి ఎంఎల్ఎ అభ్యర్థి సొంగా రోషన్‌కుమార్ తెలిపారు. పట్టణంలో ఇంటింటా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ ప్రభుత్వం వచ్చిన అమలు చేస్తాయని, ఎవరి మాటలూ నమ్మొద్దని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, రాజారత్నం, బోడ అవినీష్, యోబు పాల్గొన్నారు.

ఇండియా వేదికతోనే దేశాభివృద్ధి : గోపాలకృష్ణంరాజు

ప్రజాశక్తి - ఉండి

ఇండియా వేదికతోనే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు అన్నారు. శుక్రవారం ఉండిలో మండల అధ్యక్షులు వారాడ కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో గోపాలకృష్ణంరాజు మాట్లాడారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామని నరేంద్ర మోడీ కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చాడన్నారు. 10 సంవత్సరాలు గడిచినా నేటికీ ప్రత్యేక హోదా ప్రసక్తే లేదని విమర్శించారు. దేశంలో ఖాళీగా ఉన్న రెండు కోట్ల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ నిరుద్యోగులను మోసం చేశాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసిసి అధికార ప్రతినిధి సోడదాసి గంగయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నరసాపురం:కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేద మహిళకూ లక్ష రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ నరసాపురం ఎంఎల్ఎ అభ్యర్థి కానూరి ఉదయ భాస్కరకృష్ణ (బుజ్జి) అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరా కాలనీలో సీనియర్ న్యాయవాది జివికె రామారావు, వడ్డే రామానుజ రావును కలిశారు. అనంతరం వార్డులో మహిళలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ వృద్ధులకు రూ.5000 పెన్షన్ ఇస్తామన్నారు. వైసిపి ప్రభుత్వంలో వ్యాపారులను అవస్థల పాలు చేసిందని గుర్తు చేశారు. వ్యాపారస్తులకు అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో మల్లిపూడి శ్రీను, సాధనాల చిన్ని, సోడదాసి శ్రీధర్, మోకా శ్రీను, సాల్మన్, విశ్వేశ్వరరావు, గుబ్బల కృష్ణారావు పాల్గొన్నారు.



వైసిపి ఎన్నికల కార్యాలయాన్ని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి వాసు

భీమవరంలో వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరం రెండో పట్టణంలో వైసిపి ఎన్నికల కార్యాలయాన్ని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి వాసు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో వైసిపి భీమవరం ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గ్రంధి శ్రీనివాస్‌ను, ఎంపీ అభ్యర్థినిగా పోటీ చేస్తున్న గూడూరి ఉమాబాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల మాట్లాడుతూ భీమవరం రెండో పట్టణంలో ఎన్నికల కార్యాలయం ప్రారంభించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో మేడిది జాన్సన్, ఎఎస్.రాజు, అభిరుచి రఘు, గోకరాజు రామం, గాదిరాజు సుబ్బరాజు పాల్గొన్నారు

ఎన్నికల నియమావళిని పాటించాలి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలని సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం స్థానిక నరసింహారావుపేటలో కేంద్ర బలగాలు మార్చి ఫాస్ట్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ సుధాకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

వడదెబ్బ తగిలిన వారికి ప్రత్యేక చికిత్స

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

వడదెబ్బ తగిలిన వారికి ప్రత్యేక చికిత్స అందించనున్నట్లు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.నరేంద్ర సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా నూజివీడులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వివిధ వృత్తులు, పనుల నిమిత్తం సంచరించే వారికి వడదెబ్బ తగిలితే ఏరియా ఆసుపత్రిలో 3 పడకలతో ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. మెడికల్ కిట్లు, వైద్య బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

210 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు పరిధి నక్కావారిపాలెంలో శుక్రవారం ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా సుమారు 210 మందికి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందించి పలు సూచనలు ఇచ్చారు. ఈ శిబిరానికి హాజరైన డిప్యూటీ డిఎంహెచ్ఒ ప్రసాద్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ పార్వతి, మొగల్తూరు ఆసుపత్రి సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.




రికార్డులు పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

'కాపులను నట్టేట ముంచింది ముద్రగడే'

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తన స్వార్థ రాజకీయాల కోసం కాపులను ఉద్యమాల పేరుతో ఉసిగొల్పి నట్టేట ముంచిన కాపునేత ముద్రగడ పద్మనాభం పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని తాడేపల్లిగూడెం కాపు నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లిగూడెం జనసేన పార్టీ కార్యాలయంలో కాపు నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపు ఉద్యమం పేరుతో కాపులకు ఏదో చేస్తారని నమ్మకంతో కాపులంతా ముద్రగడ వైపు వెళ్తే వారికి మిగిలింది కేసులు తప్ప ఏమీ లేవన్నారు. కాపులపై భరోసా ఉంటే భేషరతుగా పవన్ కళ్యాణ్‌కు సపోర్ట్ చేయాల్సింది పోయి జగన్ వేసే ముష్టికోసం పాకులాడారని విమర్శించారు. మంత్రి పదవి తీసుకున్న కొట్టు సత్యనారాయణ కాపులకు ఏం చేశారని ప్రశ్నించారు. కాపులు ఏమైనా నిర్మాణాలు చేపడితే వారిని వేధించడం తప్ప కొట్టు సత్యనారాయణ ఏం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు అడబాల నారాయణమూర్తి, గుండమోగల సురేష్, రామిశెట్టి సురేష్, యడ్లపల్లి శ్రీరామ్ పాల్గొన్నారు.

కాళ్లకూరులో మజ్జిగ చలివేంద్రం



మజ్జిగ పంపిణీ చేస్తున్న శివ

ప్రజాశక్తి - కాళ్ల

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్టు ద్వారా చలివేంద్రాన్ని ద్వారా ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎంఎల్ఎ వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. కాళ్లకూరులో మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దాట్ల శ్రీదేవి మెమోరియల్ ట్రస్టు అధినేత దాట్ల వెంకట రామరాజు మాట్లాడుతూ ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవి పూర్తయ్యే వరకూ మజ్జిగ చలివేంద్రాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. ఏటా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతిఒక్కరూ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, గాదిరాజు వెంకట సుబ్బారాజు, అడ్డాల నాగరాజు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో దోమల నివారణ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను ప్రజల భాగస్వామ్యంతో అరికట్టవచ్చని తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ మలేరియా అధికారి వైవి.లక్ష్మణరావు అన్నారు. ఫ్రైడే, డ్రైడే, వెక్టార్ కంట్రోల్ హైజీన్ కార్యక్రమాల అమలును ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలన మరియు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. శుక్రవారం స్థానిక 33, 34, 35 వార్డుల్లో పలు ప్రాంతాల్లో పర్యటించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం అవసరమన్నారు. పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవడం ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు చినపాప, రాజేశ్వరి, జ్యోతి, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

(మొదటి పేజీ నుంచి)

21,313 మంది అంటే 73 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలికలు 78.2 శాతం ఉత్తీర్ణత సాధించగా బాలురు 68.8 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో సాధారణ విద్యార్థులు మొదటి సంవత్సరం 15,645 మందికి 10,843 మంది 69 శాతం ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 13,161 మందికి 10,470 మంది అంటే 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే వృత్తి విద్య విభాగంలో మొదటి సంవత్సరం 1,575 మందికి 981 మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరం 1,229 మందికి 877 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో అత్యధికంగా ప్రైవేట్ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరం 72 శాతం, ద్వితీయ సంవత్సరం 82 శాతంతో ముందంజలో ఉండగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు మొదటి సంవత్సరం 40 శాతం, ద్వితీయ సంవత్సరం 66 శాతంతో వెనుకబడి ఉన్నారు.

ఫెయిలైన విద్యార్థులకు, ఫలితాలు మెరుగుపర్చుకోవాలని కోరుకునే విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు మే 24వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు జరుగుతాయని, ఈ పరీక్షలు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు నిర్వహిస్తారని పశ్చిమగోదావరి జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ కె.చంద్రశేఖర్‌బాబు, ఏలూరు జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్ బి.ప్రభాకరరావు తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని ఒక పరీక్షా కేంద్రంలో మే ఒకటో తేదీ నుంచి నాలుగో తేదీ వరకూ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని వివరించారు. పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులను, ఆశించిన ఫలితాలు సాధించలేని విద్యార్థులను నిందించకుండా మానసిక ఒత్తిడికి గురి చేయకుండా సప్లిమెంటరీ పరీక్షలను ఉపయోగించుకుని మంచి ఫలితాలు సాధించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని కళాశాల యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు వారు విజ్ఞప్తి చేశారు.



భీమవరంలో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ఇవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

(మొదటి పేజీ నుంచి)

శివాజీ (బిఎస్‌పి) పాల్గొన్నారు.

పారదర్శకంగా మొదటి దశ ఇవిఎం ర్యాండమైజేషన్ పూర్తి
ఏలూరు జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్

ఏలూరు: రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ఇవిఎం యంత్రాల ర్యాండమైజేషన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రసన్న వెంకటేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, రాజకీయ పక్షాల ప్రతినిధులు నెరుసు నెలరాజు (బిజెపి), ఎస్‌బి.ప్రసాద్ (కాంగ్రెస్), ఉండవల్లి బాలానందం (టిడిపి), డి.సూర్యచంద్రరావు (వైసిపి), ఎన్.కాశీనరేష్ (జనసేన) తదితరులతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలో 1743 పోలింగ్ స్టేషన్లకుగాను 4184 బ్యాలెట్ యూనిట్లు, 4184 కంట్రోల్ యూనిట్లు, 4534 వివిప్యాట్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు 20 శాతం, వివి ప్యాట్లు 30 శాతం అదనంగా కేటాయించారని, వీటిని కలిపి ర్యాండమైజేషన్ ఆన్‌లైన్ విధానం ద్వారా చేశామన్నారు. కార్యక్రమంలో డిఆర్ఒ డి.పుష్పమణి, నోడల్ అధికారి కె.వెంకటేశ్వరరావు, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు పాల్గొన్నారు.

ప్రాణ త్యాగానికైనా సిద్ధం

(మొదటి పేజీ నుంచి)

ఉండడంతో టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు, నాయకులు బలవంతంగా 108 అంబులెన్స్‌లో భీమవరం ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మంతెన రామరాజు మాట్లాడుతూ తనకోసం ఎవరూ ఆరోగ్యాన్ని పోగొట్టుకోవద్దని, రెండు మూడు రోజుల్లో చంద్రబాబు నిర్ణయం మేరకు తమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పిన్నమరాజు శ్రీనివాసరాజు, కిన్నెర వెంకన్న, కట్టా రాంబాబు, యర్రా చిట్టిబాబు, కోమటి నరేంద్ర, కాగిత బుజ్జి, ఇర్రింకి బుజ్జి, కాగిత మహంకాళి, మంతెన సాయిలచ్చిరాజు, ముగ్గళ్ల సత్యనారాయణ, మజ్జి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



దీక్షాధారులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ

విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - పాలకోడేరు

గొల్లలకోడేరు సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం ఈనెల 14వ తేదీ ఆదివారం విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నామని తెలిపారు. గొల్లలకోడేరు, గరగపర్రు, యండగండి, వైప గ్రామాలకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉండి : కోలమూరు గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, ఆక్వా రైతులు సహకరించాలని కోరారు.



పాఠశాలకు వస్తువులు అందజేస్తున్న దాతలు

దాతల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - నరసాపురం

దాతల సేవలు అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పులపర్తి ప్రతాప్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కొల్లాబత్తుల వారి పేట వద్ద పులపర్తి ప్రతాప్ ఆధ్వర్యంలో మదర్ అండ్ చైల్డ్ కేర్ డిసి ఘంటా భాస్కరరావు, రూస్నీ దంపతుల ఆర్థిక సహాయంతో పాఠశాలకు రూ.పది వేలు విలువ చేసే ఆఫీస్ టేబుల్, ఛైర్, ప్రొజెక్టర్, స్క్రీన్‌లను ప్రధానోపాధ్యాయులు బాలకుమారికి అందజేశారు. అనంతరం విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బాబూరావు, సర్వస్వతీరావు, చిట్టిబాబు పాల్గొన్నారు.

యుకె కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పెనుమంట్ర

పెనుమంట్రలోని ఆంధ్రా అసోసియేషన్ (యుకె) జూనియర్ కళాశాల ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారని ప్రిన్సిపల్ ఎ.సత్యప్రకాష్ తెలిపారు. జూనియర్ విభాగంలో 67 మంది పరీక్షలు రాయగా 50 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసిలో 461, 457, 451 మార్కులు సాధించారు. సిఇసిలో 458 మార్కులు సాధించారు. సీనియర్ విభాగంలో 53 మందికి 49 మంది ఉత్తీర్ణత అయ్యారు. ఎంపిసిలో 976, 974, 973 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

65.9 శాతం ఉత్తీర్ణత

ఆచంట :ఆచంట ఎంవిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం 42 శాతం, రెండో సంవత్సరం 65.9 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎన్.శ్రీదేవి తెలిపారు. మొదటి సంవత్సరంలో 38 మంది విద్యార్థులకు 16 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రెండో సంవత్సరంలో 44 మంది విద్యార్థులకు 29 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో బి.మనిషా 331, బైపిసిలో ఎ.లలిత 357, సిఇసిలో ఎన్.మణిమాల 310, హెచ్ఇసిలో వి.మరియమ్మ 380 మార్కులతో కాలేజీలో ఫస్ట్ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. ఒకేషనల్‌లో హెచ్.ఎలిషా 454 మార్కులు సాధించినట్లు తెలిపారు. రెండో సంవత్సరం ఎంపిసిలో ఎ.తెరిష 882, బైపిసిలో కె.షాలిని 842, సిఇసిలో పి.కావ్యశ్రీ 856, హెచ్ఇసిలో ఎస్.రమాదేవి 726, ఒకేషనల్‌లో ఎ.నాగవెంకటసూర్య దుర్గ 904 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఆదిత్య విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు

ప్రజాశక్తి - నరసాపురం



నరసాపురం ఆదిత్య విద్యార్థులు ఎంపిసి, బైపిసి గ్రూపుల్లో టౌన్ ఫస్ట్ సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయిలో అత్యున్నత మార్కులు సాధించారని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్‌వి.రాఘవరెడ్డి తెలిపారు. సీనియర్ విభాగంలో ఎంపిసిలో ఓలేటి మైథిలివెన్నెల 988, బందారు ఆలేఖ్య 987, బోగా మమత 987, మహమ్మద్ ఆఫ్రాతైబా 986, ముప్పిమల్ల వందన గ్రేస్ 986 మార్కులు సాధించారన్నారు. జూనియర్ విభాగంలో ఎంపిసిలో మేడిది వెంకట సుజిత 465, మేడిద వై గోషిలక్ష్మి 464, మోకా సూర్యనిఖిల్ 463, మండపాటి పృథ్వి నటరాజ్ 463, యర్రా అఖిల్ 462, చెల్లబోయిన అనిత 461, కటికరెడ్డి దుర్గానారాయణ 461, బొడ్డు త్రివేణి 460, కటికల నాగదుర్గావెంకట సందీప్ 460 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో వేంద్ర సృజన 433, పితాని డింపుల్ 432, గెద్దం ఎలిజబెత్ శామ్యూల్ 431 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో ఈద షారా 984, గుడ్ల భార్గవి 976, భూసారపు అక్షయ 969 మార్కులు సాధించారని తెలిపారు.

ఇంటర్‌లో విద్యావికాస్, కార్తికేయ విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - ఆకివీడు


చిరుదీప్‌కుమార్


నిహారిక


భార్గవి


సాయికుమార్

మండలంలో విద్యావికాస్, కార్తికేయ జూనియర్ కళాశాలలు సమంగా ఉన్నత స్థానంలో నిలబడ్డాయి. ఆర్ట్స్ గ్రూపులో విద్యా వికాస్ కళాశాల తన ఉన్నతిని నిలబెట్టుకుంది. ఈ ఏడాది విద్యావికాస్ రెండో సంవత్సరం విద్యార్థులు సిఇసి గ్రూపులో 940 మార్కులు సాధించి జయమంగళ సంధ్య మండల ప్రథమ స్థానం సాధించింది. ఫంటసాల భార్గవి 934 మార్కులతో ద్వితీయ స్థానం పొందింది. బైపిసిలో సాధనపోయిన కరుణ 935 మార్కులతో కళాశాల ప్రథమ స్థానం పొందింది. ఎంపిసిలో పరిశే లోకేశ్వరి 980 మార్కులతో కళాశాల ప్రథమ స్థానంతో పాటు మండలంలో ద్వితీయ స్థానం పొందింది. కార్తికేయ కళాశాల విద్యార్థులు సైన్స్ గ్రూపుల్లో మండల ప్రథమ స్థానం సాధించారు. ఎం.లోకేష్‌సాయినాథ్‌కుమార్ ఎంపిసిలో 982 మార్కులతో మండల ప్రథమ స్థానం పొందాడు. కె.నాగసౌమ్య 965 మార్కులతో కళాశాలలో ద్వితీయ స్థానం సాధించారు. సీనియర్ విభాగంలో బైపిసిలో 974 మార్కులతో బి.జ్యోత్స్న మండల ప్రథమ స్థానం, 952 మార్కులతో కె.లావణ్య ద్వితీయ స్థానం సాధించారు. విద్యా వికాస్ జూనియర్ కళాశాల జూనియర్ విభాగంలో సిఇసిలో 462 మార్కులు సాధించి ఎండి అఫ్రాన్ అజ్మీ మండల ప్రథమ స్థానం సాధించింది. వాడపల్లి విఆర్‌కె సూర్యశ్రీదుర్గామైత్రి 447 మార్కులతో కళాశాలలో, మండలంలో ద్వితీయ స్థానం పొందింది. ఎంపిసిలో నాథ్ రెడ్డి హేమచంద్రిక 445 మార్కులతో కళాశాల ప్రథమ స్థానం, బైపిసిలో నక్క సాయిలక్ష్మి 400 మార్కులతో కళాశాల ప్రథమ స్థానం పొందింది. కార్తికేయ జూనియర్ కళాశాలలో సిఇసిలో ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎస్.నిహారిక 441 మార్కులతో, ఎంపిసిలో 445 మార్కులతో నాతి రెడ్డి హేమచంద్రిక ఇద్దరు కళాశాల ప్రథమ స్థానం పొందారు.

శ్రీగౌతమి విద్యార్థుల సత్తా


విష్ణుప్రియ


ఎమ్‌డి.ఫరిమా


రామసాయి

నరసాపురం :జూనియర్ విభాగంలో ఎంపిసిలో ఎవిఎస్.రామసాయి 463 మార్కులు, బైపిసిలో ఎండీ.ఫరిహ 432 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు, పట్టణ స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించారని గౌతమి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్ తెలిపారు. బొడ్డు గోపిక 462, కట్టా హేమనరేంద్ర 461, మేడిచర్ల అమూల్య 459, గుంటూరి స్నేహిత్ 457 మార్కులు సాధించి పట్టణ స్థాయి ర్యాంకులు సాధించారు. సీనియర్ విభాగంలో 900 మార్కులు దాటి 18 మంది, జూనియర్ విభాగంలో 400 మార్కులు దాటి 30 మంది సాధించారని తెలిపారు. సీనియర్ విభాగంలో ఎంపిసిలో కొల్లాటి విష్ణు కుమారి 981 మార్కులతో రాష్ట్ర స్థాయి, పట్టణ స్థాయి ర్యాంకు సాధించింది. మల్లిపూడి మాధురి 978, వేదాల సహస్ర 977, కటకం శెట్టి దివ్య 977, పరసా కవిత 975, రేవు యమున 973 మార్కులు సాధించారు. బైపిసిలో చలపాటి గీతా అమృత, నేల స్నేహిత 977 మార్కులతో పట్టణ, రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారు. సిఇసిలో నక్కా దుర్గాభవాని 939 మార్కులతో పట్టణ స్థాయి ర్యాంకు సాధించింది. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

చాణక్య విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం చాణక్యా కాలేజీ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ప్రథమ సంవత్సరం 85.5, ద్వితీయ సంవత్సరం 92.6 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు తెలిపారు. సీనియర్ విభాగంలో కెఆర్‌వివిఎస్.దేవి 986, కె.సునీతఅశ్విని 983, బివిఎల్.సూర్యకుమారి 981 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ విభాగంలో బి.ప్రభావతి 458, పి.యామిని 457, డి.భరణి 453, మార్కులు సాధించారని చెప్పారు.

పాలకొల్లు ఆదిత్య విద్యార్థులకు రాష్ట్ర ర్యాంకులు


అనిరుధ్


లోకేష్


లక్ష్మీదుర్గ

పాలకొల్లు : ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారని డైరెక్టర్ ఎస్‌వి.రాఘవరెడ్డి తెలిపారు. జూనియర్ ఎంపిసిలో ఎం.వెంకటసూర్యఅనిరుధ్ 465, ఎం.సాయిసూర్యలోకేష్ 464, కె.లక్ష్మీదుర్గ 464, ఎం.ముఖేష్ 463 మార్కులు సాధించారు. బైపిసిలో ఎం.రాకేష్ 431 మార్కులు సాధించారు. సీనియర్ ఎంపిసి విభాగంలో సిహెచ్.పద్మసాయి శ్రీహిత 988 మార్కులు, పి.గోవర్ధన 987, బైపిసిలో పి.నాగస్పందన 972 మార్కులు సాధించారు.



తిరుమల విద్యార్థుల ఉత్తమ ఫలితాలు

భీమవరం రూరల్ :భీమవరం తిరుమల జూనియర్ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఛైర్మన్ నున్న తిరుమల రావు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎంపిసిలో ఎంపి.దుర్గసహస్ర, పివిఎన్.లక్ష్మీదుర్గ, ఎన్.పద్మిని 466 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. బైపిసిలో పి.భవ్యశ్రీ 434 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. సిహెచ్‌బి.లక్ష్మీప్రసన్న, వి.ఎం.రాజారావు, యు.శరణ్యవెంకటసాయి, వి.దినేష్‌సాయి 433, ఒపి.దుర్గాప్రసాద్, కె.శరణ్య 432, కె.మనోజ్ఞ, జెఎఫ్.క్రాస్పి 431 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో అడ్డాల శ్రావ్యశ్రీ 990, కెఎస్‌టి.అనూరూప్ రెడ్డి 989 మార్కులతో మొదటి, రెండు స్థానాల్లో నిలిచారు. బైపిసిలో డి.హాసినిప్రియ 989 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. ఎన్‌వి.సమన్వితశ్రీ 987, డి.శరణ్యసద్గురుశ్రీ 986, జివిఎస్.కృష్ణశ్రీ 985 మార్కులు సాధించారు.

ఆదిత్య జూనియర్ కళాశాల విజయకేతనం


మాధురి


లోహిత

తాడేపల్లిగూడెం :ఆదిత్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎంపిసి సెకండ్ ఇయర్‌లో కొలనువాడ సుదీప్తి 985, ఎం.మౌనిక 984, సిహెచ్.సోహన్విక 984, నంబూరి శైలేష్ 983, ఆరేపల్లి నాగ శిరీషప్రియా 982, బొట్ట గాయత్రి 981, దారపురెడ్డి మణికంఠ, పొన్నగంటి జ్యోతిక సాయి, ఎస్ఎస్.దుర్గ, పచ్చ దుర్గామాధురి, కె.సాయిదివ్య, కె.నాగరవీంద్ర 981, బైపిసిలో కె.నిఖిత 977, కె.శంకర్‌నాగసాయి 977, సిఇసిలో జుత్తిగ వర్ష 953 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపిసిలో ఎం.బిందుమాధురి 465, కె.లీలాలోహిత 464, కె.నాగనిషితసాయి 463, డివిఎస్.కీర్తన 463, ఎస్.చాందినిలక్ష్మీసత్య 463, షేక్ యాస్మిన్ 463, సిహెచ్.నాగలక్ష్మీదుర్గ 462, ఆర్.శాంతి 462, ఎస్.రంగప్రసన్న ఆంజనేయులు, 461, జి.మౌనిక శ్రీ 461, టి.లావణ్య 461, వి.వర్షిత 461, మారిశెట్టి లక్ష్మీప్రియా 461, బైపిసిలో టి.యామినిప్రియ 433, గుండా బత్తుల జ్యోతి శ్రీ 433, పి.నాగనందినికుమారి 432, బొట్టయామిని 430, సిఇసిలో సిహెచ్.శ్రీవల్లి 467 సాధించారు.

బిజిబిఎస్ విద్యార్థుల సత్తా

నరసాపురం : బిజిబిఎస్ మహిళా కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ తెలిపారు. జూనియర్ ఇంటర్ బైపిసిలో మోనిసా 420 మార్కులతో టౌన్ సెకండ్‌గా నిలిచిందన్నారు. ఎంపిహెచ్‌డబ్ల్యూలో దీవెన 407, శ్రీ సౌజన్య 404, సుజ్ఞాన 404 మార్కులు సాధించారు. జాయ్ ప్రిస్కిల్ల బైపిసిలో 388 మార్కులు సాధించింది.

మాంటిస్సోరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పాలకొల్లు


మిత్రవిందదేవి


సాహితి

పాలకొల్లు లజపతిరాయ్ పేటలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని అకాడమిక్ డైరెక్టర్ కెవి.కృష్ణవర్మ తెలిపారు. సెకండియర్ ఎంపిసిలో బందారు సాహితి 989 మార్కులతో రాష్ట్రస్థాయి నాలుగో ర్యాంకు, పట్టణస్థాయి మొదటి ర్యాంకు సాధించాడు. కాడి మిత్రవిందదేవి 987 మార్కులతో స్టేట్ ర్యాంకు సాధించింది. బైపిసిలో మార్లపూడి స్వర్ణ పుష్ప 968, కవ్వాడి ఝాన్సీదుర్గ 953, సిఇసిలో షేక్ కరీ మున్నీసా 950, వాడాడి దుర్గగాయత్రి 944 కళాశాల టాపర్స్‌గా నిలిచారు. ఫస్టియర్ ఎంపిసిలో పాలాడి స్వప్నిక 463 స్టేట్ ఫోర్త్ ర్యాంకు, కడలి శ్రీలక్ష్మి 460 సెవెంత్ ర్యాంకు సాధించారు. బైపిసిలో కొమ్ముల దివ్య వెంకట శ్రీజ 416, కడలి అనుదీపిక 411, సిఇసిలో బి.శాలిని 429, తమ్మినీడి శ్రావణి 417 కళాశాల టాపర్లుగా నిలిచినట్లు ప్రిన్సిపల్ ఎస్‌పిఎస్.ప్రకాష్‌రావు తెలిపారు.



శ్రీసూర్యలో రాష్ట్ర ర్యాంకుల ప్రభంజనం

ప్రజాశక్తి - నరసాపురం

శ్రీ సూర్య స్టేట్ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 464 మార్కులతో రావి విజయలక్ష్మి, 463 మార్కులతో అడబాల రోషిని, 462 మార్కులతో పి.మానస తులసి, 461 మార్కులతో పి.సా యిశ్రీ మొదటి నాలుగు స్టేట్ ర్యాంకుల స్థానా లను కైవసం చేసుకున్నారు. బైపిసిలో 426 మార్కులతో కొల్లాబత్తుల ఏమీమా మొదటి స్థానాన్ని, సిఇసిలో 433 మార్కులతో మల్లిపురం సంజన, 419 మార్కులతో పొదలాడ అనూష మొదటి రెండు స్థానాలు సాధించారు. సెకండియర్ ఫలితాల్లో ఎంపిసిలో 983 మార్కులతో పి.భవ్యమూర్తి స్టేట్ ర్యాంకు కైవసం చేసుకున్నాడు. 979 మార్కులతో ఎ.భావన, 977 మార్కులతో యు.శ్రీవల్లి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. ఎంపిసిలో 975 మార్కులతో పులపర్తి మౌనిక నాలుగో స్థానాన్నికైవసం చేసుకుంది. బైపిసిలో 960 మార్కులతో పాల లావణ్య, 948 మార్కులతో మద్దాల అమ్ములు మొదటి, రెండు స్థానాలు కైవసం చేసుకున్నారు. సిఇసిలో 961 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంకు ప్రణీత, 941 మార్కులతో రెండో ర్యాంకు వలవల మహేశ్వరి, 933 మార్కులతో మూడో ర్యాంకు బొమ్మిడి తరుణ్ కైవసం చేసుకున్నారు.

ఎస్‌కెఎస్‌డి విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - తణుకు రూరల్


దీప్తిరాణి

ఎస్‌కెఎస్‌డి జూనియర్ మహిళా కళాశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలను సాధించారని ప్రిన్సిపల్ బిహెచ్.హిమబిందు తెలిపారు. ప్రథమ సంవత్సరం బి.దీప్తిరాణి ఎంపిసిలో 452, సిహెచ్.అనూష బైపిసిలో 415, బి.అక్షయసుధ సిఇసిలో 458, ఎస్.సాయిభార్గవి సిఇసిలో 458, పి.షాబారాణి హెచ్ఇసిలో 436 మార్కులు సాధించారు. ఒకేషనల్ కోర్సుల్లో వి.చిన్ని సిఎస్ఇలో 485, ఎ.భావనరేఖ ఎఅండ్‌టిలో 471, పి.నీలిమ ఎంపిహెచ్‌డబ్ల్యు 478 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఆర్.శ్రావణి ఎంపిసిలో 981, పి.భార్గవి బైపిసిలో 955, బి.పూర్ణిమ సిఇసిలో 892, ఎ.అభినయశ్రీ బైపిసిలో 901, కె.సుహాసిని సిఇసిలో 893, వి.హరిత హెచ్ఇసిలో 908 మార్కులు సాధించారు. ఒకేషనల్ కోర్సుల్లో ఎం.రేఖాదేవి ఎఅండ్‌టి 972, కె.దర్శిని సిఎస్ఇలో 971, డి.సౌమ్య ఎంపిహెచ్‌డబ్ల్యు 921 మార్కులు సాధించారు.

అర్హులంతా ఓటర్లుగా నమోదవ్వాలి

జిల్లా ఎన్నికల నోడల్ అధికారి ప్రభాకర్



మాట్లాడుతున్న ప్రభాకర్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులంతా ఓటర్లుగా నమోదు కావాలని జిల్లా ఎన్నికల నోడల్ అధికారి జిసిహెచ్.ప్రభాకర్ కోరారు. శుక్రవారం స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులతో ఓటుహక్కు, ఓటు నమోదుపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన చేపట్టిన కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్.కృష్ణచైతన్య అధ్యక్షత వహించారు. ప్రభాకర్ మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదై ఓటుహక్కు కూడా వినియోగించుకోవాలని కోరారు. గతేడాది దేశవ్యాప్తంగా 67 శాతం ఓటింగ్ నమోదైందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో కనీసం 75 శాతానికి పెంచాలని ఆయన ఓటర్లను కోరారు. పశ్చిమగోదావరి జిల్లాలో గత ఎన్నికల్లో 82.16 శాతం ఓటింగ్ నమోదవ్వగా ప్రస్తుత ఎన్నికల్లో 96 శాతానికి పెరగాలని ఆయన కోరారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతిరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణంరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని ఆదర్శంగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ఇంజినీరింగ్ ఫిజికల్ సైన్స్ విభాగం హెడ్ డాక్టర్ ఎంవి.సోమేశ్వరరావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు.


భీమడోలు మండలం పొలసానిపల్లిలో

కొనసాగిన వాలంటీర్ల రాజీనామాలు

ప్రజాశక్తి - భీమడోలు

వాలంటీర్ల రాజీనామా పరంపర కొనసాగుతోంది. శుక్రవారం పొలసానిపల్లి సచివాలయ పరిధిలోని నలుగురు వార్డు వాలంటీర్లు రాజీనామా చేశారు. తమ రాజీనామాలను గ్రామ పంచాయతీ కార్యదర్శికి అందజేశారు.

చాట్రాయి: మండలంలో శుక్రవారం 112 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. నరసింహారావుపాలెంలో 17 మంది, చనుబండ-1లో 16 మంది, చనుబండ-2లో 8, చిన్నంపేటలో 18, బూరుగుగూడెంలో 7, మర్లపాలెంలో 1, జనార్ధనవరంలో 12, చిత్తపూరు-2లో 8, కోటపాడులో 10, పోతనపల్లిలో 15 మంది వాలంటీర్లు ఎంపిడిఒ మంగాకుమారికి రాజీనామా పత్రాలను అందజేశారు.

టి.నరసాపురం: మండలంలోని బంధంచర్ల గ్రామానికి చెందిన తొమ్మిది మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఆ పత్రాలను మండల విస్తరణ అధికారి ఎం.రామప్రసాద్‌కు అందజేశారు.

ముసునూరు: మండలంలోని రమణక్కపేట, సూరేపల్లి, అక్కిరెడ్డిగూడెం, గుల్లపూడి, గుడిపాడు, వలసపల్లి, వేల్పుచర్ల, ముసునూరు, గోపవరం, లోపూడి తదితర గ్రామాలకు చెందిన 170 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ చాగంటి పద్మావతిదేవికి అందజేశారు.

ఉంగుటూరు: చేబ్రోలు, నారాయణపురం సచివాలయ పరిధిలో గ్రామ వాలంటీర్లు 54 మంది రాజీనామా చేశారు. నారాయణపురం పంచాయతీ కార్యదర్శి జవ్వాది నాగేశ్వరరావుకు రాజీనామా లేఖలు అందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

ఏలూరు అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు శుక్రవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 95 శాతం పైబడి మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించారని ఏలూరు జిల్లా పరీక్షల కన్వీనర్ బి.ప్రభాకర్‌రావు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంపిసి విద్యార్థి వెయ్యి మార్కులకుగాను 985 మార్కులు సాధించారని, పెదపాడు కళాశాలలో జి.కళ్యాణి ఎంపిసిలో 975 మార్కులు, బుట్టాయగూడెం కళాశాలలో ఎస్.కళ్యాణి ఎంఎల్‌టిలో 961 మార్కులు, నూజివీడు కళాశాలలో టి.మల్లేశ్వరి టిఎస్‌ఒలో 958 మార్కులు, కలిదిండి కళాశాలలో వికెవి.వరుణ్ ఎంపిసిలో 950 మార్కులు సాధించారని తెలిపారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఆగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వి.లావణ్య బైపిసిలో 440 మార్కులకు 422 మార్కులు, బుట్టాయగూడెం కళాశాలలో వి.కృష్ణప్రియ ఎంఎల్‌టిలో 500కు 478 మార్కులు, జంగారెడ్డిగూడెం కళాశాలలో ఆర్.ఇందుశ్రీ బైపిసిలో 419 మార్కులు, బుట్టాయ గూడెం కళాశాలలో సిహెచ్.అర్చన ఎంఎల్‌టిలో 475 మార్కులు, నారాయణపురం కళాశాలలో పి.సంధ్య సిఇసిలో 500కు 474 మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలు కనబరిచారని ఆయన తెలిపారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, కళాశాల అధ్యాపకులను ఆయన అభినందించారు.

3 నెలలుగా వేతనాలివ్వకపోతే ఎలా బతకాలి

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - భీమవరం

ఉపాధి హామీలో పని చేసే జిల్లా అధికారుల దగ్గర నుండి మండల అధికారులు, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్లు వరకు అందరికీ మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే ఎలా బతుకుతారని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాతిరెడ్డి జార్జి, జక్కంశెట్టి సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. పోరాడి సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పథకం ప్రకారమే అనేక నిబంధనలు తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వ చేతుల్లో ఉన్న అధికారాలను మొత్తం కేంద్ర ప్రభుత్వ చేతుల్లోకి తీసుకోవడం, కిందిస్థాయి కూలీలను ఉపాధి హామీపై పని చేస్తున్న ఉద్యోగుల భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగులుగా ఉన్నవారు ప్రతినెలా ఐదో తేదీలోపు ఇఎంఐ అవసరాలు ఉంటాయని, వాటిని ఏవిధంగా చెల్లించాలో కుటుంబ అవసరాలు ఏవిధంగా తీర్చుకోవాలో అర్థం కాక ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా రెండు పూటలా మస్టర్ విధానం తేవటం, బడ్జెట్లో నిధులు తగ్గించడం, ప్రారంభంలో ఉన్న పనులను తొలగించడం చూస్తే రానున్న రోజుల్లో ఈ చట్టానికి తూట్లు పొడిచి కూలీలకు దీనిలో పని చేస్తున్న ఉద్యోగులకు భద్రత లేకుండా చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు ఇప్పటికైనా సంబంధిత కమిషనర్ జోక్యం చేసుకొని జిల్లాలో వెంటనే వేతనాలు అందేలా చర్యలు చేపట్టాలని, లేకుంటే గ్రామస్థాయి ఉపాధి కూలీలతో కలెక్టరేట్ కార్యాలయాల ముట్టడికి ప్రయత్నిస్తామని హెచ్చరించారు.

గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో 9 మంది ఉత్తీర్ణత

బుట్టాయగూడెం: ఐటిడిఎ, కెఆర్‌పురం ఆధ్వర్యంలో వైటిసిలో శిక్షణ తీసుకున్న 270 మందిలో ఎపిపిఎస్‌సి గ్రూప్-2 ప్రిలిమ్స్‌లో రాణించి తొమ్మిది మంది ఉత్తీర్ణత పొందారని ఐటిడిఎ పిఒ ఎం.సూర్యతేజ తెలిపారు. విద్యార్థులను ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో గ్రూప్-2 మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. వీరికి మెయిన్స్ పరీక్షకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ నాయుడు పాల్గొన్నారు.

టోఫెల్ పరీక్షకు 1473 మంది హాజరు

కలిదిండి: మండలంలోని 15 ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన టోఫెల్ పరీక్షకు 1473 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఇఒ పిడుగు ప్రభాకరబాబు తెలిపారు. ఆంగ్లభాషలో విద్యార్థుల నైపుణ్యం పెంపొందించేందుకు టోఫెల్ పరీక్షను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించామన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు అమెరికాకు చెందిన ఎడ్యుకేషన్ టెస్టింగ్ సర్వీసెస్ నుండి టోఫెల్ సర్టిఫికెట్స్ ప్రదానం జరుగుతుందన్నారు. పరీక్ష జరిగే విధానాన్ని ప్రభాకరబాబు పరిశీలించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఉండి

దాళ్వా ధాన్యం కొనుగోలుకు మండలవ్యాప్తంగా అన్ని రైతుభరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం చిలుకూరు గ్రామంలోని రైతుభరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వెంకటేశ్వరరావుతోపాటు జిల్లా కోఆపరేటివ్ అధికారి ఎం.నాగరాజు మాట్లాడుతూ మండలంలో సుమారు 150 ఎకరాల్లో వరి కోతలు పూర్తయ్యాయని, వాటికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. రైతులందరూ వరి కోతలు పూర్తయిన వెంటనే ధాన్యం తేమ శాతం 17 కన్నా తక్కువ ఉండేలా చూసుకోవాలని, నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.సంధ్య పాల్గొన్నారు.

పాలకోడేరు: మండలంలో ఆయా రైతుభరోసా కేంద్రాల్లో రెండు లక్షల గోనె సంచులు అందుబాటులో ఉంచామని, రైతులు వినియోగించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు అన్నారు. గరగపర్రు రైతుభరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి వి.నారాయణరావుతో కలిసి ఆయన సందర్శించారు. ఆర్‌బికెలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. మండలంలో దాళ్వా వరి కోతలు ప్రారంభించారన్నారు. మండలవ్యాప్తంగా 11,500 ఎకరాల్లో వరిసాగు చేపట్టగా దీనిలో 90 శాతం 1121 రకం సాగు చేశారన్నారు. గరగపర్రు, గొల్లలకోడేరు, కుముదవల్లి ఆర్‌బికెల పరిధిలో దాళ్వా కోతలు పూర్తయ్యాయన్నారు. ఎకరాకు సరాసరి దిగుబడి 50 నుంచి 52 బస్తాలు వస్తుందన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ వ్యవసాయ సహాయకులు స్వరూప, మండల వ్యవసాయ సలహాకమిటీ సభ్యులు చింతలపాటి సూర్యనారాయణరాజు, రైతులు పాల్గొన్నారు.


పాలకోడేరు మండలంలో..

తాగునీరు మళ్లిస్తే కఠిన చర్యలు : జెడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి - మండవల్లి

తాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేసిన నీటిని చేపల చెరువులకు మళ్లిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జెడ్‌పి సిఇఒ సుబ్బారావు హెచ్చరించారు. మండలంలోని లోకుమూడి పంచాయతీ పరిధిలోని పోల్‌రాజ్ కెనాల్‌లో తాగునీటి అవసరాల నిమిత్తం నీటి విడుదల ఏర్పాట్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లోని ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా కాల్వల ద్వారా నీటిని విడుదల చేశారన్నారు. కాలువ ద్వారా వస్తున్న నీటితో గ్రామాల్లో ఉన్న మంచినీటి చెరువులను పూర్తిస్థాయిలో నింపుకుని తాగునీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలన్నారు. తాగునీటి కోసం విడుదల చేసిన నీటిని చేపల చెరువులకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు, కార్యదర్శులు సమన్వయంతో వ్యవహరించి చెరువులు నింపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఆర్.బేబీశ్రీలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.


జంగారెడ్డిగూడెం: సీజ్ చేసిన నగదు

రూ.3.36 లక్షల నగదు సీజ్

ప్రజాశక్తి - చింతలపూడి

మండలంలోని లింగగూడెం చెక్‌పోస్ట్ వద్ద ఎటువంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.లక్ష నగదును సీజ్ చేసినట్లు తహశీల్దార్ గోకుల కృష్ణ తెలిపారు. చింతలపూడికి చెందిన మందలపు వెంకటనారాయణ నుంచి ఈ నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేసి ఏలూరు ట్రెజరీలో డిపాజిట్ చేశామని చెప్పారు.

జంగారెడ్డిగూడెం టౌన్: మండలంలోని మార్కండేయపురం చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన తనిఖీల్లో ఎటువంటి ఆధారాలు లేని రూ.2,36,500 గుర్తించి సీజ్ చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. తగరం అశోక్‌చంద్ర మోటారు సైకిల్‌పై బుట్టాయగూడెం వెళుతుండగా నిర్వహించిన తనిఖీల్లో ఈ నగదు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

ఎంబి బాటలో పని చేయాలి: సిపిఎం

ప్రజాశక్తి. ఏలూరు అర్బన్

మార్క్సిస్టు పార్టీ అగ్రనేత మాకినేని బసవపున్నయ్య (ఎంబి) చూపిన బాటలో నేటితరం కార్యకర్తలంతా పనిచేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. బసవపున్నయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ నేతలు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పవర్‌పేటలోని పార్టీ కార్యాలయంలో బసవపున్నయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రవి మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర పోరాటంలోనూ, స్వాతంత్ర అనంతరం భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించడంలో మాకినేని బసవ పున్నయ్య పాత్ర ఎనలేనిది అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ ఒడిదుడుకులు ఎదుర్కొన్న సమయంలో కార్మికవర్గ రాజ్యం కోసం నిఖార్సయిన కమ్యూనిస్టు పార్టీని నెలకొల్పాలని భావించిన కొద్దిమంది నేతల్లో మాకినేని బసవ పున్నయ్య ఒకరని గుర్తు చేశారు. బసవ పున్నయ్య ఆ రోజుల్లో దళితులను అంటరానివారుగా చూడటాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కె.విజయలక్ష్మి, జి.శారద, వి.సాయిబాబు, బి.జగన్నాథరావు, ఎస్.సత్యనారాయణ, జె.చంద్రశేఖర్, జి.కోటేశ్వరరావు, మీసాల సత్యం, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న నేతలు